# శివరేత్రి తిరణాళకు

"యెదవ ఆంబోతుమొగం యీడూ, మీనబడి కొట్టేడు–యీః–యీః– నేనే పెద్దోణ్ణయితే తెల్చేది, యీడి యవారమేందో. అస లా బోడికొమ్ముల్దుండదే—దీంబోతు మొగంది–దా న్నెప్పుడో నారాకోడూ రెల్లేదాకా బాత్తా. ఆదేవోః, వాల్లు తెగబల్చి సాయిమేకులుకాణ్ణుంచీ యిరగబీక్కునీ, ఎల్లి అనమంతయ్య తోట పాడు సెయటం బాగుండదీ, నేనేవోః వుత్తి పున్నానికి, వామికాడ సుట్ట కాలుత్తా కూకునుంటేసీ, వొచ్చి యీపుమీన గబాగబా బాత్తుంటాడు. సెబ తాలే వుండు నీ పనీ. మొన్నోపాలీ యింతే. దూడ పాలు గుద్చుకునిపోతేసీ, సెంబు దీసుకుని ఆదేమయిన బాదాడు. ఎప్పుడో ఈలు జూసుకుని నలగబొడుత్తాలే వుండు నీపనీ," అని చౌదరయ్యగా రింటో జీతంజేత్తుండ కోటాయి చౌదరయ్య యింటికాడ కంపరంబుట్టి, యీపు రుద్దుకుంటా, ముక్కు ఎగ బీల్చుకుంటా, చౌదరయ్యను అదిదనుకుంటా యింటిదార్నబడి వొత్తా వుండాడు.

గెన గెన గెన, గల గల గల మోగిన్నై దొజ త్తంబంమీన గెంటలు.

"ఓరి శివయ్యోవ్, ఓరి సూరాయోవ్? కిందటేడు మోకులూ, పగ్గాలూ రాంకిట్టమ్మగా రింటో పెత్తే యింకా ఆడీడ దేవులాడ్తుండా డేందిరా, దొబ్బున ఎల్లి ఎత్తకరాకా? దుర్గయ్యా, రాంలింగయ్యా మీ రెల్లి పెబఁసడ్డలు దుమ్ము దులిపి ఆటి చంగతేందో సూడండీ–ఓరి మీ పిల్లలు పడిసావ, యాడికిరా అట్ట దోసుకుంటారూ-వూః వూః అడ్డం లెగవాల–మండిగం, బొంగులూ వొత్తుండయి. ఏడీ– యీ కమ్మరి బెమ్మానందం మొదలు మాటినిపిచ్చుకోడేః– నీ ముక్కు పొడుం బంగారంగాను; ఎహ. దొబ్బ్రనా యాల మిగిలిపోతుంటే." అనావజాన శివుడిగుడికాడ లచ్చిన్నరసయ్యగారి యీరయ్య కంటం బాకామోగేతలికి–కోటాయి అటనే కటిక్కన ఆగిపోయి– తలెత్తి ఒక్కపాలి సుట్టూతా జూచి, సప్పున గెహించాడు శివరేత్రి దెగ్గిరికి రానేఒచ్చిందని.

యిహ, బోడికొమ్ముల పాడి బర్రె, తంబంలాంటి చౌదరయ్య, సురసుర మంటుండ యీపుశరమం, అయన్నీ యాడో సముంద్రాల కెనకమా లుండయి– 'బుర్' మంటా ఎల్లి ఎగ్గిరి శివుడిగోడెక్కి కూకుండాడు కోటాయి.

"ఓరేయ్ బూసాయ్-యీడరా, యీడా– యిదిగో– బలేవోడివిరా సువూ! నాకు సెప్పలేదుగదంట్రా మీరంతా యీడుండారనీ? చరేలే వుండ్రా నీ చంగ

ద్దెల్పిందీ! ఏం, మనూం పెబ కడ్తుండారంట్రా?" అని దొజత్తంబంకాడ నిక్కి సిక్కి సూత్తావుండ సేవితుడు బూసాయిని బిరిసి యిశారించాడు కోటాయి.

"వారె షోరా నీ దసలు కలకిపేరు పసయిపోయిందిగానీ! యియాల మద్దానంమించీ పెబ గడ్తారని వూరంతా దెలిత్తే, యింగా యిదేంది. అదేందని అడుగతాడేందిరా యీడూ? యిదిగో కోటాయోవ్. తల్మొండమోయ, యీపేడు మనూరిపెబ మేగాల్మీనకి లెగసుద్ద ట సూస్కోరా!" అన్నాడు బూసాయి.

"అరే నాయినా గుమ్మల్లెగవాల- అరహరా!" అనరిశాడు కోటాయి.

"అరహరా!" అనరిశాడు బూసాయి.

"బూసాయ్!"

"ఎందిరా కోటాయ్?"

"ఈ ఏడు పెచ్చుంద్రావయ్య గిత్తల్ని కడ్తాడంట్రా పెబకూ?" అనడిగాడు కోటాయి.

"ఒక పెచ్చుంద్రామయ్య గిత్తలేందీ! అంకమ్మ కుమ్మరోళ్ళ కోడె గిత్తలూ, అయ్యన్నగారి బసవమ్మ బుడంపాడు గిత్తలూ- మొత్తం యాభై జతలంట్రా యీ ఏడూ!" అన్నాడు బూసాయి.

"ఆఁ! మరి జవ్వాది పెంచయ్య వొత్తుండాడంట్రా?" అనడిగాడు కోటాయి.

"పెళ్ళాడగొట్టించి, బెళ్ళు బెట్టించి దళ్ళంబా- వొత్తాడంట్రా!" అన్నాడు బూసాయి.

"అసలు పెంచయ్య లేంది ఆడేంవుండదిలేరా! నీకాడ గులాం వుండదంట్రా బూసాయ్?"

"అర్చోలెడు వుండదిరా కోటాయ్."

"బూసాయిపనే రొక్కంగా వుండరి, కొంద కెల్తా వుండాడు" అని యిశారబడ్డాడు కోటాయి.

"ఎవురు నేనా? సాల్లేరా కోటయ్! మా సిన్నాయిన పేసీపసి పడదో శాడుగదంట్రా! 'కోరీ తిరనాలకాడ యాడవోవ్వాయ్ సాలూ' అన్నాడ్రా- తూత్" తుబుక్కున వుమ్మేశాడు బూసాయి.

"యీడికి అదీ లేదుగదంట్రా!" అన్నాడు కోటాయి.

"అదెండిరా! మనవంతా ఒక వ టాగా ఎల్దాం అనుకుంటుంటే ఏండిరా కోటాయ్? మీ అయ్యనడిగితే పంపియడం టా!"

"నీకు తెలవదులేరా బూసాయ్? అసలు మనకి మీసకట్టొచ్చిందంటే యీళ్ళపని ఏంవున్నా వుంటదిలేరా... యిదగో బూసాయ్, నే యింటికెల్లి యిప్పుడే తిరిగొత్తాగానీ యీడే వుంటావుగదంట్రా— సూత్తాగా యవారమేందో—" అంటా గోడదూకి యింటేపులకి గబాగబా బయలెల్లాడు కోటాయి.

"అచలు తేల్చేత్తాలే ఎల్లి అయ్యనడిగి. ఆ దేం జవ్వొ ఎప్పుడన్నా ఏవన్నా అడుగుదామంటే మీనమీనకొత్తా డేం మడిసీ? ఎటనబ్బా సావొచ్చి పడిందీ? తను పెండెలకి పెండెలు పుగాకు తాగిబారెయ్యొచ్చుగానీ, కాత్తె కోరీ తిరనాలకన్నా పంపిత్తే ఏవోం? ఎల్లి అడక్కుండా వూరుకుంటాగా? అమ్మ సెబితే యింటాడంటా? ఏవోం. అమ్మాత్రానికే యినే మడ్సయితే యిగనేం? మరి తను కిందటేడు చిలుక్కొండవా ఏసుకని కొండకి ఎల్లొచ్చేం? యీపాలి నన్నూ పంపియమంటా ఏమంటాడో సూద్దాం. పంపియనంటేనా—నే బువ దిన్నే దినను. అమయిన ఏడుత్తా, దేశాలమీదకి లెగిసిపోతానంటా. అమ్మ ఏడ్సద్ది. అమయిన అయ్యకి గుబుల్దిరిగి "ఎల్లి ఆడే సావు" అనంటాడు, కోరీ తిరనాల కెల్లమని. ఏడుకోసులుండ కోటయకొండకు ఎటూ పంపియ్యాళ్లే!" అనుకుంటా ఆలోసెనల్లోబడి కూత్తె లెక్కవొచ్చిన కోటాయికి సెవికాడ ఏందో తుర్రుపిట్టకిమల్లే 'కుర్రు' మంది, మడ్సిని వుక్కిరి బిక్కిరి జేత్తా.

"ఏందిరా అట్ట వులిక్కిబడ్డావు కోటిగా— యిహిహిహిహీ!" అంటా పకపక పగలబడ్డది, కోటాయి కోసం దార్లో కనిపెట్టుక్కూకునుండ కోటాయి పొరిగింటి సేవితురాలు కొండమ్మ.

"ఎవురూ— కొండమ్మా?— ఎందుకమ్మా నా సెవులో అట్టరిశావ్?" అన్నాడు కోటాయి సెవిలో ఏలుబెట్టి తిప్పుకుంటా.

"యిహిహిహీ— అట్ట సూత్తావేందిరా కుక్కపిల్లకిమల్లే!" అంది కొండమ్మ నవ్వాగక.

"నువుండలా గంగానమ్మకిమల్లే తేలుకొండీ జడేసుకునీ," అన్నాడు కోటాయి.

"కోతి కోతి!" అంది కొండమ్మ, కోటాయి ఎనకమాల సూత్తా.

"ఆఁ, యాడా— యిదిగో కొండా మోవ్, నా చంగతెరగవు, నే నసలే మంచోణ్ణిగాదు, తెల్సిందా?" అన్నాడు కోటాయి.

"మరి నన్నెందు కనాలేం?" అంది కొండమ్మ

"ఎవురు నేనా మూగలందీ— అందుకే కొండె గురుద్దనేది" అన్నాడు

కోటాయి.

"అహాఁ!" అంది కొండమ్మ మెటిక లిరుత్తా.

"యిహీఁ!" అన్నాడు కోటాయి

"నేను–కోటయ్య కొండకూ–" అని ఆపింది కొండమ్మ.

"ఆఁ!" అన్నాడు కోటాయి.

"ఏం వుండదీ?" అంది కొండమ్మ.

"అంతేగందా? ఏందో అన్నావనుకుండాలే" అన్నాడు కోటాయి.

"మా బావొచ్చాడుగా!" అంది కొండమ్మ.

"అబ్బో ఏవోఁ మా వొత్తే?" అన్నాడు కోటాయి.

"మరే మా అప్ప అందిగందా బావతో–"

"పూత్!" అన్నాడు కోటాయి.

"యీ ఏడు కోటయ్యకొండ తిరనాలకి ఎల్దాం అంది. చరేనన్నాడు బావ" అంది కొండమ్మ.

"అట్టనా?" అన్నాడు కోటాయి.

"ఎక్కిరిద్దవులే వుండూ. మా అప్ప నన్నుగూడా తీసికెల్తానంటే, బావ చరేనన్నాడగా- మా అమ్మగూడా ఎల్లమంది" అనేసింది కొండమ్మ.

కోటాయికి గుండెకాయికాడ ఏదో కటిక్కిన వాటేసుకుని గుంజింది.

"అన్నీ వుత్తదేలే!" అన్నాడు కోటాయి.

"పాపం ఎగతాలనుకుండాడయ్యా! కావాలంటే ఎల్లి మా అప్ప నడుగు తెల్సుద్ది" అంది కొండమ్మ.

"అమ్మతోడంటే?" అనడిగాడు కోటాయి.

"అమ్మతోడు" అంది కొండమ్మ.

నేలమీనకి సూశాడు కోటాయి- ఆడ పందాలేసిన నత్తగవ్వలు నోళ్ళు దెరుసుకునుండై.

"నువ్వు గూడా రావంట్రా కోటిగా?" అంది కొండమ్మ కోటాయి యవారం జూసి.

"నే రాను- నువ్వే ఎల్లు మీ అప్పోళ్ళతో-" అన్నాడు కోటాయి.

"ఎందుకురా అంతుడుకూ!" అంది కొండమ్మ.

"బూసాయాళ్ళందర్తో నే కోరితిరనాల కెల్తుండాలే! హెఁ! యీపాలి ఏంవున్నా వుండదిలే ఆడ!" అన్నాడు కోటాయి.

"కోరీ తిరనాలకంట్రా నువు బోయేదీ? హుం! కోటయకొండ తిరనాల జూత్తే నీ మనసులో మరిసిపోతా? అడికి లచ్చలు, ఏలు పెబలొత్తయంట్రా! అబ్బ- నా జనమలో జూళ్ళా అన్ని పెబలు! యాడ జూసినా రంకుల్రాటా లేనంటా! చినిమా లొత్తయ్యంటా, కాఫీ ఓటళ్ళొత్తయ్యంటా, లాట్రీలుంట యంట్రా- మరి-మరి బొంబాయి మజా వొచ్చుద్దంట్రా- ఒరేయ్, యీ ఏడు కాంగిరేసోరి, కెమ్యూనిస్టోరి పెబలుగూడా వొత్తయ్యంట్రా- అబ్బ అబ్బా!" అంటా సంబరంలో బడ్డది కొండమ్మ.

"నా చంగతి ఎవురికీ అక్కర్లా- నే దేశాంతరా లెగిసిపోతాలే-" అన్నాడు కోటాయి గబిక్కన

"అదేందిరా కోటిగా! కోరీతిరనాలకి ఎల్లిపోతుండానంటివిగదంట్రా?" అంది కొండమ్మ.

"ఏమ్మా వూరకనే అంటే? అందులో మా అయ్యేనా నన్ను పంపిచ్చేదీ? పద్దాకా ఆ సౌదరయ్యగారింటోనే పడి సావమంటాడు. నీకు యాడో చుడివుండది లేమే కొండమ్మా!" అన్నాడు కోటాయి.

"ఒరి యదవా! అపద్దాలంట్రా సెప్పేదీ? పోనీలేరా నీ చంగద్దెల్చిందీ!"

"మరి నువు వూరిత్తావుంటే యటనమ్మా? యిగ సెప్పనుగా" అన్నాడు కోటాయి.

"పోనీలేరా! అయితే కోటయకొండకి నువుగూడా రావంట్రా?" అంది కొండమ్మ.

"అయ్యో సంపడూ?" అన్నాడు కోటాయి.

"అసలు అడిగి సూశావంట్రా?"

"ఆహాఁ ఇప్పుడేగామ్మా అసలు నాకు చివరేత్రి చంగద్దెల్చి దీ," అన్నాడు కోటాయి.

"అయితే దొబ్బునెల్లి అడిగిరారా ఎటనైనా."

"అడగమంటా?" అన్నాడు కోటాయి.

"మరి మనిద్దరం కల్చి ఎల్లక్కర్లేదంట్రా?"

"ఎటనే కొండమ్మా?" అన్నాడు కోటాయి జవుకుతా.

"వారి పోరా నీ కసలు దైర్నం లేదూ."

"నీకు దెల్వా?" అన్నాడు కోటాయి.

"ఒరేయ్! ఆ రోజున ఏ కడు నన్ను ఎక్కిరిత్తే ఎల్లి అణ్ణి సాఁదన్న

లేదంట్రా నువూ ?"

"సజ్జలు గార్నాయి ఎదవకు !" అన్నాడు కోటాఁయి.

"మరి యిగనేఁరా ? నాకు దెల్చులేరా నీకు బల్ దైర్నం వుఁడదనీ ! ఎల్లి దొబ్బున అడిగేసేయరా ?" అంది కొండమ్మ కోటాయి సెయి గట్టిగా వొత్తుతా.

"ఇంటికాడే వుంటాడేవోఁ—" అఁటున్నాడు కోటాఁయి.

"అయితే మా అప్పోళ్ళతో నే నొక్కత్తినే కోటయ్య కొండ కెళ్ళిపోతాలే. ఎల్లిపోతుండాలే-" అఁది కొఁడమ్మ కోటాయి సెయి యిసిఁగొట్టి.

"ఇదిగో కొఁడమ్మోవ్- యిటిను. బెమ్మదేవుఁడుగాదు, రావనాబ్బమ్మ అడ్డాంవొచ్చినా సరే, యీ నక్కాకోటిగాడు బలానా కొండమ్మతో, పెదపాలెం పెఙవెంట కోటయసావిఁ కొఁడెక్కాల్సిందే అఁహరా-" అనరుత్తా బఁయిన యిఁటిముంగలకి లగెత్తాడు కోటాయి.

యింటిలోన- కోటాయి నాయిన రఁగయ్య అప్పుడే వూళ్ళోయవారాలన్నీ సూసుకుని వొచ్చి, ఋవదిని, యిఁటిప యాన తఁటఁకాడ కూకుని సుట్టపాయ చుట్టుకుంటా, కొత్తె అపకాడ ఋపదినబోతుండ పెల్లాం రవనమ్మతో అదిది మాట్టాడ్తుండాడు.

"కోటిగా ?" అని పిలిశాడు రంగయ్య కోటాయి సల్లగా లోన అడుఁగెయటం ఓ కంట కనిబెట్టి.

"ఏందయ్యా ?" అనడిగాడు కోటాయి మంత్రకట్టు తగిలోన్డికిమల్లే ఆడే ఆగిపోతా.

"యాణ్ణుంచిరా ను వొచ్చేదీ ?" అనడిగాడు రఁగయ్య అడగాల్సిన పక్కీగా.

"మరేవోఁ- నే సేవోఁ- ఆణ్ణించేనయ్యా," అన్నాడు కోటాయి గుటకేత్తా.

"చా యదవా నాసిమాటలు రాసిత్తావ్ ? సౌదరయ్యగరింటో పని జెయనన్నావంట దేనికిరా ?" అనడిగాడు రంగయ్య.

"నన్ను సావదన్నాడయ్యా." అన్నాడు కోటాయి.

"ఈడి మొదులారా, సిన్న పిల్లోణ్ణి కొడ్తాడేందీ ?" అంది రమనమ్మ సప్పున.

"ఏహె వుఁడాతలా. మాటవద్దెన నువేందీ- అయితే బ్రరెగొడ్డు అనవఁం తయ్యగారి తోట్లోబడి మొక్కఁలన్నీ పాడుజేత్తుంటే, నువు యాడ్రా వుందీ ?" అన్నాడు రంగయ్య.

"మరేవో౯- మాటకి ముంగలే కొట్టాదయ్యా సౌదరయ్యగోరూ," అన్నాడు కోటాయి కళ్లు నలుసుకుంటా.

"అదేం సెయ్యో అ సవదరయ్యటీ!" అంటున్నది రమనమ్మ వూరుకో బుద్ధిపుట్టక.

"ముద్దెన బాస మాట్టాడొద్దని నీకు సెప్పలేదంటే? నువుండాద- అయితే సుట్టగాలత్తా వామికాడ కూకుండావంటా, మరి అవకాద బర్రెగొడ్డు యిడిపిచ్చుకు బోతే, ఆడ నీ పనేందిరా పొళ్లాడదన్నేవోళ్లు లేకా?" అనరిశాడు రంగయ్య.

ఎంటనే కోటాయి అవజాన కుప్పన బూమ్మీన కూలిపోయి 'బ్యావ్' మంటా నేల రుద్దిరుద్ది ఏడుత్తా వుంటం, ఎటనే రమనమ్మ లగెత్తుకుంటా వొచ్చి 'మాయ్యే మా సిన్నినాయనే' అనంటా కోటాయిని కాగలించుకుని బుజ్జగియటం, నిమిట్లమీన చినిమాకిమల్లే జరిగిపోయిందన్నమాట.

ఈ యవారమంతా వయినంగా సూత్తావుండ రంగయ్య కూసేపు నోరుదెరిసి, కాసేపుటికి 'కిహ్ కిహ్' మంటా సలిదగ్గు దగ్గి, సుట్ట ముట్టిచ్చుకుని ఆటనే తంబానికి జారగిలబడి, కళ్లు మూసుకుని మైకంలో పడి పొయ్యాడు ఏదేం సంబందించనట్టు.

"మా అయ్యగా బువదిందువు దా," అంది రమనమ్మ, సల్లగా కోటాయిని బువమూకుళ్ళకాడికి లాగుతా.

"నా కొద్దే బువ్వా- నే దిననే- యిహీ యిహీ."

"తిన్నాడూ?" అన్నాడు రంగయ్య కళ్ళు దెరవకండా.

"ఎహె తాలుండు నువూ, అణ్ణసలు బెదరగొట్టీ—దాయ్యా యీడ కూకో యిద్దరం బువదిందాం." అంది రమనమ్మ కంచంలోకి బువ తోడ్తా.

"నా కొద్దే—" అంటన్నాడు కోటాయి, యవారం దారికి రావాలని రమ నమ్మ కోక గుంజుతా.

"అదిగో అందికే— యింద, నోరు బట్టు- మరే, నీకు కోటయకొండ యాడుందదో తెల్చంట్రా కోటిగా?" అంది రమనమ్మ కోటాయి నోట్లో పొప్పు కూర ముద్ద పెడ్తా.

"క్వాం" అన్నాడు ముద్దనోట్తో కోటాయి.

"చివరేత్రికి కోటయసావిం తిరనాల బలే సంబరంగా వుంటదంట్రా కోటిగా," అంది రమనమ్మ రంగయ్యకల్లి ఒక్కంటితో ఒక సూపు సూత్తా.

"ఏందమ్మా?" అనడిగాడు కోటాయి రమనమ్మకల్లీ, రంగయ్యకల్లీ

అనుమానంగా సూత్తా.

"ఈ ఏడు మీ అయ్య నన్ను కోటయకొండ తిరనాలకి తీసుకెల్తాడంట్రా," అంది రమనమ్మ నవ్వుతా.

"కుక్-కుక్" ముద్ద కొరబోతావుండా సగం లెగిశాడు, కోటాయి.

"లేదులేరా నిన్ను కూడా తీసుకెల్తాడుంటలే కూకో-"

"ఏంయ్యా?" అనరిశాడు కోటాయి.

"అటనేలే ఋవదీను," అన్నాడు రంగయ్య, కల్లుదెరిసి పక్కనవు నవుతా.

'అరహరా' అంటా ఎగిరే ఎగర్టం పక్కింట్లో కొండమ్మ ముంగలకెల్లి పడ్డాడు కోటాయి.

"అమ్మ ఋల్లో-ఏందిరా ఏందిరా కోటిగా?" అసంది కొండమ్మ బిత్తరబోయి.

"కోటయకొండ-మా అయ్య-మా అమ్మ- అరహరా-" అంటా గబిక్కన కొండమ్మ సెయిబట్టుకొని ఎగర్టం మొదలుపెట్టాడు కోటాయి.

కొండమ్మ అప్ప సెంద్రమ్మా, బావ సూరయ్యా దిమ్మరబోయి లోన తడిక సందుల్లోంచి ఏం దిదని యింతగా చూశారు.

తెల్లార్తే చివర్తేతనగా యాభై జత లెద్దుల్తో ముంగల మేలాల్ తాలాల్తో జవ్వాది సెంచయ్య పరవళ్ళు దొక్కుతా వుంటే, గులాం గొట్టుకుంటా పెద పాలెం పెబా ఎనకమాలే సెయిసెయి గలిపి 'అరహరా' అనరుత్తా ఆరోటి సుట్టాల్తో కోటాయి కొండమ్మలూ కోటయసామి కొండకి పయానమయ్యారు.

★